# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేదీ: 28-12-2016**

తెలంగాణ రాష్ట్రంలో బలహీనవర్గాల గృహ నిర్మాణ పథకంలో భాగంగా నిర్మించిన ఇండ్ల కోసం వెచ్చించిన వ్యయంతో లబ్ధిదారులపై పడిన రుణ భారాన్ని రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు అసెంబ్లీలో మంగళవారం ప్రకటించారు. 1983 నుంచి 2014 వరకు ఆర్.పి.హెచ్, యు.పి.హెచ్, బీడి వర్కర్స్, ఫిషర్ మెన్ హౌజింగ్ లాంటి బలహీన వర్గాల గృహాల నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన సబ్సిడీ కాకుండా లబ్ధిదారులపై కుడా రుణభారం పడింది. ఈ రుణాన్ని తిరిగి చెల్లించే అవసరం లేకుండా రూ. 3,920 కోట్లను రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

నోట్: ఈ రుణ మాఫీ బలహీనవర్గాల గృహ నిర్మాణ పథకానికి మాత్రమే వర్తిస్తుంది.

**సిపిఆర్ఓ టు సిఎం**